నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 23 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 23, 2023 | MEDAK | పేజీలు PAGES : 8




శుక్రవారం రాత్రి సిద్దిపేటలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

# రాష్ట్ర పండుగగా క్రిస్మస్

**ప్రతి ఏడాది క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా** జరుపుకొంటున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ పండుగలకు కానుకలు అందజేస్తున్నామన్నారు. క్రైస్తవుల మధ్య క్రిస్మస్ కేక్ కట్ చేయడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. క్రైస్తవుల సమాధుల కోసం స్థలాలను కేటాయించామన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో చర్చీల నిర్మాణానికి సహకారం అందించామని చెప్పారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

- సిద్దిపేట, డిసెంబర్ 22

రంజాన్, బతుకమ్మ పండుగలకు కానుకలు పంపిణీ చేస్తున్నాం

నియోజకవర్గంలో చర్చిల నిర్మాణానికి సహకారం అందించాం

సిద్దిపేటలో క్రైస్తవ భవనం నిర్మించుకున్నాం

క్రైస్తవుల సమాధుల కోసం స్థలాలు కేటాయించాం

అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

8



కాంటా వేసిన పత్తి

## పత్తి వ్యాపారుల..

# మాయాజాలం..!

### పల్లెల్లో వ్యాపారుల పెత్తనం

మార్కెటింగ్ లైసెన్స్ లేకుండానే బహిరంగంగా పత్తి కొనుగోళ్లు

జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన పత్తి కొనుగోలు కేంద్రాలు

సీసీఐ ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,020

రైతుల వద్ద రూ.6,500లకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

తీవ్రంగా నష్టపోతున్న రైతులు

ప్రభుత్వం అండగా నిలవాలంటున్న అన్నదాతలు

మధ్యపేజీల్లో..

**పత్తి వ్యాపారుల మాయాజాలంతో** రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, రసాయన మందులను వ్యాపారుల వద్ద వడ్డీకి తీసుకురావడంతో పల్లెల్లో వారి పెత్తనం పెరిగింది. మార్కెటింగ్ లైసెన్స్ లేకుండానే గ్రామాల్లో బహిరంగంగానే పత్తి కొనుగోలు చేస్తున్నారు. సర్కార్ నిబంధనల ప్రకారం వ్యాపారులైనా, ప్రభుత్వరంగ సంస్థలైనా అధికారుల పర్యవేక్షణలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో పుట్టగొడుగుల్లా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. సీసీఐ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,020 ప్రకటించగా.. వ్యాపారులు మాత్రం రూ.6,500కే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం తమకు అండగా నిలవాలని అన్నదాతలు కోరుతున్నారు. - జహీరాబాద్, డిసెంబర్ 21



జహీరాబాద్ మండలంలో రైతులు సాగు చేసిన పత్తి పంట

# అందరి ఆశీస్సులతోనే గెలిచా

కార్యకర్తల రుణం తీర్చుకుంటా

గెలుపునకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

పటాన్‌చెరును అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతా

స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటుదాం

ఇచ్చిన హామీలు వందశాతం పూర్తిచేస్తా

కృతజ్ఞతా సభలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

8



పటాన్‌చెరు కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పూలబొకే అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు

కళలకు..

# కాణాచి సిద్దిపేట

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాలి

జాతీయస్థాయిలో మన ఖ్యాతిని చాటాలి

సిద్దిపేట జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు

6




సిద్దిపేటలో జానపద కళాకారుల నృత్యాలు